క్లుప్తంగా

తడి, పొడి చెత్తపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న కమిషనర్ సతీష్‌కుమార్

మోత్కూరు : మున్సిపాలిటీలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 6వ వార్డులో తడి, పొడి, హానికరమైన చెత్తపై శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సతీష్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. తడి, పొడి చెత్తను వేరు చేసి సిబ్బందికి అందజేయాలని కోరారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ శ్రవణ్‌కుమార్, శానిటేషన్ సూపర్‌వైజర్ వీరస్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హోటళ్లలో నాణ్యత పాటించాలి



హోటల్‌లో తనిఖీ చేస్తున్న అధికారులు

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలో ఉన్న హోటళ్ల యజమానులు ఆహార పదార్థాల విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ రామలింగం ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని పలు హోటళ్లను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన 23మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. ఈ సందర్భంగా వారికి అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుర్రం లక్ష్మారెడ్డి ఒకొక్కరికి రూ.5వేల చొప్పున రూ.లక్షా 15వేలను పంపించగా శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు ఆర్థికసాయంగా అందజేశారు. కార్యక్రమంలో నోముల మల్లేష్, శ్రీనివాస్, సిరికొండ జహంగీర్, పంతంగి రాజు, కందుల శ్రీను, కొండం అశ్విన్‌కుమార్, కమ్మంపాటి రమేష్, నల్లమాస దయాకర్, బందారపు నరేష్, సుంకరి కృష్ణ, లింగస్వామి, కమలమ్మ, జయమ్మ, కమలమ్మ, లింగమ్మ, వెంకటమ్మ, లావణ్య, అలివేలు పాల్గొన్నారు.


ప్రైవేట్ పాఠశాలల తనిఖీ



పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంఈఓ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సెయింట్ ఆన్స్, శ్రీ చైతన్య పాఠశాలలను శుక్రవారం మండల విద్యాధికారి గోపాల్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థుల నుంచి నిర్దేశిత ఫీజుల కంటే అదనంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పాఠశాల యాజమాన్యాలను హెచ్చరించారు. పుస్తకాలు, దుస్తులు తదితర వస్తువులు ట్రేడ్ లైసెన్స్ లేకుండా విక్రయించకూడదని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ శ్రవణ్‌కుమార్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వీరస్వామి, వార్డు అధికారి శ్రవణ్‌రెడ్డి తదితరులున్నారు.

నోట్‌పుస్తకాల పంపిణీ



నోట్‌పుస్తకాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

తుర్కపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అనుదీప్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు రాంచందర్‌రావు పాల్గొని మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రాపెల్లి శ్రీనివాస్, దేసా శ్రీనివాసాచారి, పెద్ది భిక్షమయ్య, పలుగుల సతీష్‌కుమార్, దూదిపాల జ్యోతి, విశ్వేశ్వరరావు, సుజాత, మాధురి, తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను అప్పగించాలి

ఆత్మకూరు(ఎం) : మండలంలో 2024–25లో చేపట్టిన ఉపాధిహామీ పనులపై తనిఖీ బృందానికి కావాల్సిన రికార్డులను ఈజీఎస్ సిబ్బంది అప్పగించాలని ఎంపీడీఓ రాములునాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

పని నుంచి పాఠశాలకు

- సత్ఫలితమిస్తున్న ఆపరేషన్ ముస్కాన్
- ఎనిమిది విడతల్లో 426 మంది బాల కార్మికులకు విముక్తి
- తల్లిదండ్రులకు కౌన్సెలింగ్, పాఠశాలల్లో చేర్పించిన అధికారులు

భువనగిరి : బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ఏటా నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ సత్ఫలితాలనిస్తోంది. పనుల్లో మగ్గుతూ దొరికిన బాలలకు అధికారులు విముక్తి కల్పిస్తున్నారు. తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు చిన్నారులను బాలల సంరక్షణ కేంద్రాలకు తరలించడం, పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. నూతన జిల్లా ఆవిర్భావం తరువాత ఎనిమిది విడతలు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 426 మంది బాలలు పనినుంచి విముక్తులయ్యారు. ఇందులో బాలికలు 104, బాలురు 322 మంది ఉన్నారు. కాగా తొమ్మిదో విడత ఆపరేషన్ ముస్కాన్‌కు అధికారులు ఈ నెల 1నుంచి శ్రీకారం చుట్టారు.

మూడు ప్రత్యేక బృందాలు..

తనిఖీలు నిర్వహణకు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. అందులో పోలీసు, కార్మిక, రెవెన్యూ, శిశు సంక్షేమ శాఖల అధికారులు సభ్యులుగా ఉన్నారు. పరిశ్రమలు, హోటళ్లు, భవన నిర్మాణాలు, బేకరీలు, ఇటుకబట్టీలు ఇతర వ్యాపార ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు ఈనెలాఖరు వరకు తనిఖీలు చేస్తాయి. 14 సంవత్సరాల లోపు వయసున్న బాలబాలికలను గుర్తిస్తాయి. భిక్షాటన చేసే బాలబాలికలు, అనాథ పిల్లలను బాలల సంరక్షణ కేంద్రాలకు, బడీ ఈడు, మధ్యలో బడిమానేసిన పిల్లలను పాఠశాలల్లో చేర్పిస్తారు. అవసరమైతే తల్లిదండ్రులు, సంరక్షులను పాఠశాలలకు పిలిచి కౌన్సిలింగ్ ఇస్తారు.

2017 నుంచి..

2017 నుంచి ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఎనిమిది విడతల్లో 426 మంది బాలకార్మికులుగా గుర్తించి విముక్తి కల్పించారు. బాలలను పనిలో పెట్టుకున్న 71 మంది యజమానులపై కేసులు నమోదు చేశారు. జిల్లాలో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఏడు, ప్రభుత్వ ఆధ్వర్యంలో రెండు బాలల సంరక్షణ కేంద్రాలు నడుస్తున్నాయి.



ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా భువనగిరిలో భవన నిర్మాణ పనుల్లో పాల్గొన్న బాలలను గుర్తించిన అధికారులు

పనినుంచి విముక్తి పొందిన బాలకార్మికులు

సంవత్సరం	బాలికలు	బాలురు	మొత్తం
2017	32	135	167
2018	42	78	120
2019	06	54	60
2020	00	00	00
2021	13	11	24
2022	01	01	02
2023	04	04	08
2024	06	39	45
2025	ఈనెల 1నుంచి ప్రారంభమైంది		

బాలలను పనిలో పెట్టుకోవద్దు

14 ఏళ్ల వయస్సులోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా నేరం. యజమానులపై కేసులు నమోదు చేస్తాం. ఈనెల 1నుంచి తొమ్మిదో విడత ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభించాం. ఈ కార్యక్రమం ఈనెల 31వరకు కొనసాగుతుంది. గుర్తించిన బాలకార్మికులను బాలల సంరక్షణ కేంద్రాల్లో ఉంచడంతో పాటు బడికి పంపుతాం.

– కె. నర్సింహారావు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి : విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, హాస్టల్‌తో పాటు మండలంలోని అనంతారం గ్రామపరిధిలో గల మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాల, డిగ్రీ హాస్టళ్లను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులకు అందించే భోజనంతో పాటు చింతపండు నాణ్యత లేదన్నారు. విద్యార్థుల కోసం వండే భోజనం నాణ్యతగా ఉండాలన్నారు. అంతకు ముందు హాస్టల్స్‌లో వండిన భోజనాన్ని కూరలను, పెరుగు, గుడ్లు, చింతపండును పరిశీలించారు. భోజనం నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ సరిగా పాటించకపోతే వార్డెన్‌పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట అధికారులు తదితరులు ఉన్నారు.



భోజనం నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ హనుమంతరావు

ఓటు హక్కు నమోదుపై బీఎల్‌ఓలకు శిక్షణ

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండలంలోని 30పోలింగ్ బూత్ స్థాయిలో అధికారులకు, బీఎల్‌ఓలకు ఓటు హక్కు నమోదుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట అదనపు కలెక్టర్ రాంబాబు పాల్గొని మాట్లాడారు. 18సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, డిప్యూటీ తహసీల్దార్ నర్సింహారావు, సీనియర్ అసిస్టెంట్ నగేష్, ఆర్‌ఐలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సూర్యాపేట అదనపు కలెక్టర్ రాంబాబు

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

- జెడ్పీ సీఈఓ శోభారాణి

రాజాపేట : పరిసరాలను పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జెడ్పీ సీఈఓ ఎస్.శోభారాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల మెనూ పరిశీలించి వారితో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం మండలంలోని బూర్గుపల్లిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసేవిధంగా చూడాలన్నారు. అనంతరం డ్రై డే సందర్భంగా గ్రామంలోని నీటి నిలువ ప్రదేశాలను పరిశీలించి మాట్లాడారు. వీధుల్లో, ఇండ్ల మధ్యలో నీటి నిల్వలు ఉండకుండా చూడాలని, మురుగు నీరు నిల్వతో దోమలకు నిలయంగా మారి డెంగీ, మలేరియా వంటి విషజ్వరాలు వ్యాపిస్తాయని ప్రజలకు సూచించారు. ఆమె వెంట ఎంపీడీఓ నాగవేణి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మోటకొండూర్ : వర్షాకాలంలో విషజ్వరాలు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీపీఓ సునంద అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో డ్రై డే నిర్వహించగా ఆమె పాల్గొని మాట్లాడారు. వర్షాకాలం కావడంతో నీటి నిల్వ ఉన్న చోట దోమలు చేరి రోగాలకు దారితీస్తుందన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా తమ ఇంటి ఆవరణతో పాటు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్సీపీ సూపర్‌వైజర్ అంజూం, ఏఎన్ఎం ధనమ్మ, గౌతమ్ తదితరులు ఉన్నారు.



రాజాపేట : బూర్గుపల్లిలో నీటి నిల్వ ప్రదేశాలను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ

ఆగస్టు 15లోపు దరఖాస్తులకు పరిష్కారం

యాదగిరిగుట్ట రూరల్ : భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం ఆగస్టు పదిహేనులోపు పూర్తి చేస్తామని భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను పరిశీలించారు. పనులు ఎంతవరకు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. భువనగిరి డివిజన్ పరిధిలో 12 మండలాల్లో 212 గ్రామాల్లో 11,637 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఎక్కువగా పాస్‌బుక్ డాటా కరెక్షన్ సమస్యలు ఉన్నాయన్నారు. గతంలో సాదాబైనామా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, ఈ భూ భారతి ద్వారా అవి పరిష్కారం అవుతాయన్నారు. అర్హులైన లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేస్తున్నామని, ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మెటీరియల్ తక్కువ రేట్లకు అందజేయాలని, సంబంధిత ట్రేడర్స్, మేస్త్రీలతో మాట్లాడామని, ఇసుకకు చలాన్ లేకుండా ఇస్తున్నామని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ గణేష్‌నాయక్, డీటీ సత్యనారాయణ, ఆర్‌ఐలు విజయసింహారెడ్డి, శ్రీకాంత్, ధరణి ఆపరేటర్ నవీన్, రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

ఓటరు సవరణలో జాగ్రత్తలు తీసుకోవాలి

భువనగిరి : ఓటర్ల జాబితా సవరణలో బీఎల్‌ఓలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఓటర్ల జాబితా సవరణపై పట్టణంలో బీఎల్‌ఓలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్షేత్రస్థాయి పరిశీలన తర్వాతనే సవరణ, తొలగింపు, బదిలీ, ఫొటో మార్పిడి వంట సవరణలు చేపట్టాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నేపథ్యంలో అధిక మొత్తంలో వచ్చే దరఖాస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అర్హులందరూ ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చైతన్యం కలిగించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అంజిరెడ్డి, రిసోర్స్‌పర్సన్స్ నర్సిరెడ్డి, నరేందర్‌రెడ్డి, చిత్తరంజన్, భిక్షం సంజీవరెడ్డి, ప్రణయ్‌కుమార్, బలరాం, ప్రభాష్ తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి

గుంతలను పూడ్చివేయాలి

భువనగిరి : పట్టణంలోని జగదేవపూర్ చౌరస్తాలో, బ్రిడ్జిరోడ్డుపై ఏర్పడిన గుంతలకు వెంటనే పూడ్చివేయాలని బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ అజీమొద్దీన్ అన్నారు. శుక్రవారం వారు రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చివేసి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేసిన పనులకు ప్రస్తుత ఎమ్మెల్యే కొబ్బరికాయలు కొడుతున్నారని, ఎలాంటి పనులకు చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

మాజీ సీఎం రోశయ్య సేవలు చిరస్మరణీయం

మోత్కూరు : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయమని, ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మొగుళ్లపల్లి సోమయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో రోశయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం పట్టణ మాజీ అధ్యక్షులు సోమ వెంకటేశ్వర్లు, బుస్స శ్రీనివాస్, కోశాధికారి బుక్క విశ్వనాథం, ప్రతినిధులు సోమ లింగయ్య, సోమ నర్సయ్య, మిట్టపల్లి నగేష్, గౌరు సత్యనారాయణ, గౌరు శ్రీనివాస్, బుస్స రవి, అనంతుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ సీఎం రోశయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.లావణ్య, ఎంపీడీఓ జె.రాములునాయక్, ఆర్ఐ వై.మల్లిఖార్జునరావు, ఎంఆర్ఐ వెంకటేశ్వర్లు, ఏపీఓ బి.రమేష్, సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ నవనీత పాల్గొన్నారు.

మాజీ సీఎం రోశయ్యకు నివాళులు

గుండాల : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కొణిజేటి రోశయ్య జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.దేవేందర్‌రావు, సూపరింటెండెంట్ దప్పు మల్లయ్య, ఏపీఓ ఇమ్మాన్యుయల్, పంచాయతీ కార్యదర్శి మునావర్, టీఏలు సోమన్న, పల్లవి, మచ్చగిరి, సాజిత్, నవనీత, అంజయ్య, చారి పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కొణిజేటి రోశయ్య జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సి.లాల్‌బహదూర్‌శాస్త్రి, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, డీటీ శైలజ, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, ఆర్‌ఐలు శోభ, రాజేశ్వర్, ఎంపీఓ రవూఫ్అలీ, ఏపీఓ వెంకన్న పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం దివంగత కొణిజేటి రోశయ్య జయంతిని వేర్వేరుగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగవేణి, మండల పరిషత్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : రోశయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ లావణ్య, తదితరులు



మోత్కూరు : రోశయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



రామన్నపేటలో నివాళులర్పిస్తున్న అధికారులు

స్వర్ణగిరిలో కుంకుమార్చన

భువనగిరి : పట్టణ పరిధిలోని స్వర్ణగిరి క్షేత్రంలో శుక్రవారం పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో కుంకుమార్చన సేవ చేపట్టారు. అంతకుముందు ఆలయంలో శ్రీస్వామివారికి సుప్రభాత సేవ, తోమాల సేవ, సహస్రనామార్చన, నిత్యకల్యాణం నిర్వహించారు. మధ్యాహ్నం సుమారు 3వేల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవ, మంగళహారతులు సమర్పించారు.



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ఫిజియోథెరపీ క్యాంపు పరిశీలన

గుండాల : ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు ఫిజియోథెరపీ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ జిల్లా కోఆర్డినేటర్ పెసరు లింగారెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫిజియోథెరపీ క్యాంపును ఆయన తనిఖీ చేశారు. మంగళ, శుక్రవారాలలో విద్యార్థులకు ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. భవిత కేంద్రంలో మరుగుదొడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, హెచ్ఎం బందెల స్వప్నలత, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ఎన్.సుచరిత, ఐఈ ఆర్‌పీ కుందారం సత్యం, సిబ్బంది నరేష్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.



ఫిజియోథెరపీ క్యాంపును పరిశీలిస్తున్న లింగారెడ్డి

మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశడి నరేందర్‌రెడ్డి, రుద్ర రాములు, కలకొండ సంజీవ, పల్లె మల్లారెడ్డి, పందుల యాదగిరి, వీరమళ్ల యాదయ్య, చిలువేరు అంజయ్య, పెంటయ్య, లింగస్వామి ఉన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కొరటికల్ గ్రామంలో అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు యువజన సంఘం సభ్యులు కోల సోమేష్, కందడి అనంతరెడ్డి, గాడిపెల్లి ఉదయ్‌కుమార్, నవీన్, సైదులు, స్వామి పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యకు ఘన నివాళులు

తెలంగాణ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పలు పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



భువనగిరి: తాజ్‌పూర్‌లో కొమురయ్య విగ్రహానికి పూలమాల వేస్తున్న ర్యాకల శ్రీనివాస్



ఆలేరు : దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ(ఎంఎల్) నాయకులు



మోత్కూరు : సీపీఐ ఆధ్వర్యంలో..



ఆలేరురూరల్ : సీపీఐ (ఎంఎల్) ఆధ్వర్యంలో..



మోత్కూరు : కురుమ సంఘం ఆధ్వర్యంలో..



భువనగిరి : జీఎంపీఎస్ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు



రాజాపేట : నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

సంక్షిప్త సమాచారం

ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

వలిగొండ : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి కిష్టఫర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, ఇప్పటికే కొందరు ఉద్యమకారులు మృతి చెందారని, ప్రభుత్వం వెంటనే ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలన్నారు.

చేనేత రుణమాఫీపై హర్షం

ఆత్మకూరు(ఎం) : రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు రూ.33కోట్ల రుణాలను మాఫీ చేయడం పట్ల శ్రీభక్త మార్కేండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీభక్త మార్కేండేయ పద్మశాలి సంఘం అధ్యక్షుడు తౌర్ర విష్ణు, ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనువాస్, జిల్లా నాయకులు సుల్తాన్ పురుషోత్తం, మండల అధ్యక్షుడు ఎలగందుల మహేష్, సభ్యులు పాల్గొన్నారు.

6న సాముహిక సత్యనారాయణ వ్రతాలు

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో శ్రీలక్ష్మీనారాయణస్వామి భజన మండలి ఆధ్వర్యంలో ఈ నెల 6న తొలిఏకాదశిని పురస్కరించుకొని సాముహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహిస్తున్నట్లు భజన మండలి అధ్యక్షుడు బత్తుల మహేశ్ శుక్రవారం తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నేడు గెజిటెడ్ అధికారుల సంఘం సమావేశం

యాదగిరిగుట్ట : పట్టణంలోని సౌభాగ్య రిసార్ట్స్‌లో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర కార్యవర్గ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్‌ప్రసాద్, కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శులు, అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు హాజరుకానున్నట్లు వెల్లడించారు.

పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం హెల్త్‌క్యాంపు నిర్వహించారు. టీబీ ముక్త భారత్ అభియాన్ ఐహెచ్‌సీ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ హైమావతి, పంచాయతీ కార్యదర్శి బాలలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ రేఖ, సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా విడుదల చేయాలి

అడ్డగూడూరు : గీత కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు లింగాల రామస్వామి అధ్యక్షతన నిర్వహించి మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చేశారు. సమావేశంలో కృష్ణమూర్తి, లింగస్వామి, సైదులు, యాదగిరి, మహంకాళి, శ్రీను ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలి

రామన్నపేట : స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రచ్చ యాదగిరి అధ్యక్షత జరిగిన సమావేశంలో నర్సింహ, రామచంద్రం, మల్లయ్య, భగవంతం ఉన్నారు.